ప్రజాశక్తి

శనివారం 25 జనవరి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఊళ్లన్నీ బెల్టుమయం

- విస్తరిస్తున్న అనధికార మద్యం షాపులు
- ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో జోరుగా విక్రయాలు
- కాగితాలకే పరిమితమైన ప్రభుత్వ ఉత్తర్వులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

బెల్టుషాపులు నిర్వహించే కఠిన చర్యలు తీసుకోవాలని రెండునెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు కాగితాలకే పరిమితమయ్యాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అన్ని ఊళ్లలో బెల్టుషాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నా నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అధికార పార్టీ వారు అపహాస్యంగా చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు కప్పం కట్టి బెల్టు షాపులను నిర్వహించేందుకు అనేక మంది గ్రామాల్లో మద్యం వ్యాపారుల అవతారం ఎత్తారు. ఎంఆర్‌పితో సంబంధం లేకుండా బాటిల్‌కు రూ.20 అదనంగా అమ్ముకునే అవకాశం కూడా ఇవ్వడంతో గ్రామాల్లో లూజు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో బాటిల్‌కు రూ.20-30 వరకు అదనపు విక్రయిస్తున్నారు.

గుంటూరు జిల్లాలో 127, పల్నాడు జిల్లాలో 129 దుకాణాలకు లైసెన్సులు మంజూరు చేశారు. ప్రధానంగా అధికార పార్టీ నాయకులు కొంత మంది లైసెన్సు పొందిన వ్యాపారుల నుంచి వచ్చిన లాభంలో 30 శాతం పొందుతున్నట్టు ఇప్పటికే ఆరోపణలున్నాయి. బెల్టు షాపులకు డిపాజిట్లు అనధికారికంగా వసూలు చేస్తున్నారు. బెల్టు షాపుల్లో కూడా ప్రజా ప్రతినిధులకు 30 శాతం వాటాలు అందుతున్నాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రెండు జిల్లాల పరిధిలో 14 నియోజకవర్గాలకు గాను 10 నియోజకవర్గాల్లో మద్యం వ్యాపారంలో స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం నేరుగా ఉండగా మిగతా వాటిల్లో పరోక్షంగా వారి అనుచరులు హవా కొనసాగిస్తున్నారు. ▶ 2లో

ఐదేళ్లలో పేదలందరికీ ఇళ్లు

- మౌలిక వసతుల కోసం నిధులు
- పిఎంఎవై - ఎన్‌టిఆర్ కాలనీలుగా జగనన్న కాలనీలు
- గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారధి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, జగనన్న కాలనీలను పిఎంఎవై - ఎన్‌టిఆర్ కాలనీలుగా పేరు మార్చామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నరసరావుపేట మండలం ఉప్పలపాడు అర్బన్ హౌసింగ్ లే అవుట్‌లో లబ్ధిదారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మార్గం నుండి కాలనీ వరకు వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, రానున్న ఐదేళ్లలో ప్రతి పేదవానికి గృహ వసతి కల్పిస్తామని అన్నారు. రోడ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు గృహ నిర్మాణ శాఖ నుండి నిధులు మంజూరుతోపాటు కలెక్టర్ తమ పరిధిలోని నిధులు జోడించడం ద్వారా పనులు చేయిస్తామన్నారు. కాలనీలో అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా పోలీసులు ▶ 2లో

మిర్చి యార్డు కార్యదర్శిగా చంద్రిక

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డు ప్రత్యేక కార్యదర్శిగా ఎ.చంద్రికను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె నియామకంపై ప్రస్తుతం యార్డు కార్యదర్శిగా ఉన్న వీరాంజనేయులు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నుంచి సానుకూల నిర్ణయం రాకపోవడంతో త్వరలో చంద్రిక ఉద్యోగ బాధ్యతలు చేపడతారని తెలిసింది. విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న చంద్రిక డిప్యూటేషన్‌పై గుంటూరు యార్డ్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ చంద్రికను విశాఖ కార్పొరేషన్ నుంచి రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

మండలిలో మీ గొంతుగా నేను..

తెనాలిలో ఆత్మీయ సమావేశంలో కెఎస్ లక్ష్మణరావు - పలు సంఘాల మద్దతు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అణచివేతలకు, బెదిరింపులకు గురవుతున్న పేదల స్వరం శాసన మండలిలో వినిపించాల్సిన అవసరం ఉందని ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పలు ప్రజాసంఘాల, కార్మిక, కర్షక, రైతు సంఘాలు, శ్రేణులతో తెనాలి పట్టణంలోని ఎన్‌జిఒ హోంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి యుటిఎఫ్ జిల్లా కోశాధికారి గయాజుద్దవులా అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 2025 మార్చిలో జరిగే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అభ్యర్థిగా తిరిగి పోటీ చేస్తున్న తనకు సంపూర్ణ మద్దతును ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007లో శాసనమండలిని పునరుద్ధరించగా ఎనిమిది ఉపాధ్యాయ, ఎనిమిది గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఎమ్మెల్సీలు పోటీపడ్డారని, యుటిఎఫ్ తదితర సంఘాల మద్దతుతో తొలుత గెలిచిన ఏడుగురిలో తాను ఒకడినని గుర్తు చేశారు. స్వతంత్రులుగా గెలిచిన తర్వాత పిడిఎఫ్ గ్రూపుగా ఏర్పడ్డామని, గత 18 ఏళ్లలో 14 మంది పిడిఎఫ్ ▶ 2లో

ఆహ్వానం

పుస్తక ఆవిష్కరణ ఉత్సవం

జనవరి 26, 2025 ఆదివారం సాయంత్రం 5-30 గం.లకు
శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం (హిందూ కాలేజి ఎదురుగా), గుంటూరు.

కె.యస్.లక్ష్మణరావు, ఎంఎల్‌సి
మరియు వి.జి.యస్. పబ్లిషర్స్
75వ
రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా



సభాధ్యక్షులు : నర్రా శ్రీనివాసరావు AILU రాష్ట్ర కార్యదర్శి

పుస్తక ఆవిష్కరణలు

1) భారత రాజ్యాంగం (సంక్షిప్తంగా)
కె.మోషేన్ రాజు, శాసనమండలి ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్

2) రాజ్యాంగ నిర్మాణం - రాజ్యాంగ పీఠిక
కె.రామకృష్ణ, కార్యదర్శి, సిపిఐ, ఆంధ్రప్రదేశ్

3) ఫొటోలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం
వి.శ్రీనివాసరావు, కార్యదర్శి, సిపిఐ(ఎం) ఆంధ్రప్రదేశ్

4) భారత రాజ్యాంగం - ముఖ్యాంశాలు
డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ మంత్రివర్యులు

5) సమకాలీన వ్యాసాలు
షేక్ మస్తాన్‌వలి, వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

The Constitution maker
photo has to be placed
besides Gandhi photo
on the occasion of
Republic day Celebration in ap
This is the honour to
the maker of the constitution

TALAKALA MARIYABABU

8919991237

రేపటి వాహన ర్యాలీని జయప్రదం చేయండి -2 పే

రూ.12.39 కోట్ల నకిలీ సిగరెట్లు, గంజాయి దగ్ధం -3 పే

డిఆర్ఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పెంచాలి

ప్రజాశక్తి-గుంటూరు : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల సంఖ్య పెంచాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తంలో 416 పోలింగ్ కేంద్రాలకుగాను 92 కేంద్రాల్లో వెయ్యికిపైగా ఓట్లు కేటాయించారన్నారు. కొన్ని కేంద్రాల్లో 2 వేలకుగాపై ఓట్లు కూడా ఉన్నాయన్నారు. పోలింగ్ సమయం సాయంత్రం 4 గంటలకు ముగించాల్సి ఉంటుందని, ఈ నేపథ్యంలో వేలాది ఓట్లు ఒకే పోలింగ్ బూత్‌లలో కేటాయించటం వల్ల ఇబ్బంది ఎదురవుతుందని చెప్పారు. తక్షణమే స్పందించి ప్రతి పోలింగ్ కేంద్రానికి 800 ఓటర్లకు మించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డిఆర్ఒను కలిసిన వారిలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, సిహెచ్.ఆదినారాయణ, ఎం.గోవింద్, బి.ప్రసాద్ ఉన్నారు.

కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్‌లో నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గణతంత్ర దినోత్సవం సందర్భంగా నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని తమ హాస్పిటల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్ అధినేత, పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హాస్పిటల్లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ తమ హాస్పిటల్ స్థాపించిన 25 ఏళ్ల నుండి జాతీయ పర్వదినాలలో ఏడాదికి 3 సార్లు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అప్పుడే పుట్టిన పిల్లలకు వినికిడి పరీక్షలు చేయించడం ద్వారా లోపాలు బయట పడితే సరైన చికిత్సతో ఫలితం ఉంటుందని, వారికి త్వరగా మాటలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కంజుల శ్రీవర్షిణి, హాస్పిటల్ సీఈవో మస్తాన్‌రెడ్డి, మేనేజర్ మహేష్, సిబ్బంది స్వామి, సారయ్య పాల్గొన్నారు.

నూతన బిల్డింగ్ ప్లాన్లపై అభ్యంతరాలుంటే తెలపండి

ప్రజాశక్తి- మాచర్ల : పట్టణంలో సులభతరంగా బిల్డింగ్ ప్లాన్ అనుమతులిచ్చేందుకు ఇప్పటి వరకు ఇబ్బందిగా ఉన్న నిబంధలను సరళీకృతం చేయటకు గాను నూతన బిల్డింగ్ ప్లాన్లను రూపొందించినట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. ఈ ప్లానుపై అభ్యంతరాలున్నవారు తెలపాలని కోరారు. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్, కంట్రీ ప్లానింగ్ గుంటూరు వారిచే రోడ్డు వెడల్పు ఎంత ఉందో ఆ మేరకు వెడల్పుతోసే మొదటి, రెండు అంతస్తులు 10 మీటర్ల ఎత్తు వరకు బిల్డింగ్ ప్లాన్లు అనుమతుల మంజూరుకు పట్టణంలో 5 సర్క్యులేషన్ ప్లాన్లను అన్ని సచివాలయ నోటీసు బోర్డుల వద్ద, మున్సిపల్, తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల వద్ద ప్రదర్శనకు ఉంచినట్లు పేర్కొన్నారు. వీటిపై మున్సిపల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగములో ఏడు రోజుల్లోపు తెలపాలని సూచించారు.

విధుల్లోకి నూతన ఎస్ఐలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా లేఖ ప్రియాంక శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో నరసరావుపేట రూరల్ ఎస్ఐగా, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐగానూ పనిచేశారు. నూతన ఎస్ఐకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. రొంపిచర్ల ఎస్ఐగా సిహెచ్.ఫణికృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నరసరావుపేట, చందోలు పోలీస్‌స్టేషన్లలో పని చేశారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన అశోక్‌ను నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ బదిలీ చేశారు.

రేపటి వాహన ర్యాలీని జయప్రదం చేయండి

రైతు, కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్ర, ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల పిలుపు మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆదివారం ట్రాక్టర్, బైక్‌లతో ప్రదర్శనలు చేస్తామని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ప్రకటించారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం అఖిలపక్ష రైతు కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షత వహించగా రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రాము, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రెడ్ బాషా, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఎఐటియుసి నాయకులు కె.రాంబాబు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజ్యాతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలు అమలులో దూకుడుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టె రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాత పూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడంతోపాటు నల్లచట్టాలను దొడ్డిదారిన అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం రైతులను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టేందుకేనని మండిపడ్డారు. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని 57 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకులు జగ్జీత్‌సింగ్ దల్లేవాల్‌కు ఏమైనా జరిగితే కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దేశానికి ఆదర్శంగా ఉన్న కేరళ తరహా వ్యవసాయ చట్టాలను దేశం మొత్తం అమలు చేయాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను యథాతథంగా అమలు చేయాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై జరిగే వాహన ర్యాలీలో రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు గుంటూరు విజయ్ కుమార్, ఎ.మారుతి వరప్రసాద్, డి.శివకుమారి, వి.వెంకట్ పాల్గొన్నారు.

రైతుల వద్ద ధాన్యమంతా కొనాలి : జెసి

ప్రజాశక్తి - వినుకొండ

రైతుల వద్ద ఉన్న ధాన్యం మొత్తాన్ని కొనాలని అధికారులను పల్నాడు జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ఆదేశించారు. వినుకొండకు శుక్రవారం వచ్చిన ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులో ఉంచిన ధాన్యం నిల్వను పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. రైతుల నుండి 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉంటుందని, మూడ్రోజులుగా కొంటున్నామని జెసికి అధికారులు వివరించారు. అనంతరం జెసి మాట్లాడుతూ భూ రీ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఊరిలో దండోరా ద్వారా సమాచారం ఇవ్వాలని చెప్పారు. రేషన్ సరుకులను నూరుశాతం పంపిణీ చేయాలన్నారు. గ్రీవెన్స్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఆర్డీవో మధులత, తహశీల్దార్ సురేష్, ఎడిఎ రవిబాబు, ఏవోలు పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలపై కుంచనపల్లిలో సర్వే

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కుంచనపల్లిలో కౌలు రైతుల సమస్యలపై సర్వే చేపట్టారు. ఆకు కూరలు, పూల తోటలు సాగు చేస్తామని, తమకు గుర్తింపు కార్డులు లేవని పలువురు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, పంట నష్టపరిహారం కూడా అందటం లేదని, అప్పులు పాలవుతున్నామని వాపోయారు. కౌలు రూ.లక్ష నుండి రూ.లక్షన్నర వరకు చెల్లిస్తున్నామని, ప్రభుత్వం నుండి సాయమేమీ అందడం లేదని చెప్పారు. పంట రుణాలైనా మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం నాయకులు మేకల బాలరంగయ్య, యేసుపోగు బాలకోటయ్య, శ్రీకాంత్, మరియదాసు, బొల్లి రమేష్‌బాబు, వి.రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, అమ్మిసెట్టి రంగారావు పాల్గొన్నారు.

ఊళ్లన్నీ 'బెల్టు'మయం

(మొదటి పేజీ తరువాయి)

మొత్తంగా మద్యం వ్యాపారంలో అధికార పార్టీ నాయకులు చెప్పిందే వేదంగా ఉంది. అధికారులు ఎక్కడా దాడులు చేయకూడదు. చూసిచూడనట్టు పోతున్నారు. వారికి ఇవ్వాల్సిన మామూళ్లు వారికి ఇచ్చేయండి... మీ జోలికి ఎవ్వరూ రారని కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికయిన వారు సైతం వారి అనుచరులకు భరోసా ఇస్తున్నారు. మండల కేంద్రం, పట్టణ ప్రాంతాలు, అతి ముఖ్యమైన కూడలి ప్రాంతాల్లో లైసెన్సు దుకాణాలు ఏర్పాటు కాగా తాజాగా గ్రామాలు, పట్టణాల్లోని శివారు ప్రాంతాలు, అనధికారిక ప్రాంతాల్లో వందల సంఖ్యలో బెల్టు షాపులు ఏర్పాటు చేశారు. రెండు జిల్లాల పరిధిలో ఐదు వేల దుకాణాల ఏర్పాటయ్యాయి. సగటున ఒక్కో గ్రామానికి ఐదు చొప్పున ఉన్నట్టు తెలిసింది.

బెల్టు షాపులు నిర్వహించకూడదని, నిర్వహిస్తే కేసులు నమోదు చేయాలని, తొలి తప్పుగా రూ.లక్ష పూచికత్తుతో బైండోవర్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం దుకాణం వారే బెల్టు షాపు నిర్వహిస్తే వారి లైసెన్సులు సస్పెండ్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అంతేగాక లైసెన్సు దారుడికి రూ.5 లక్షల జరిమానా విధించాలని ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే రెండోసారి తిరిగి మళ్లీ పట్టుబడితే శాశ్వతంగా మద్యం దుకాణం లైసెన్సు రద్దు చేయాలని ఆదేశించారు. కానీ ఈ ఉత్తర్వులు అమలు కావడం లేదు. అధికార పార్టీ నాయకులే నేరుగా మద్యం వ్యాపారంలో కీలకంగా మారడంతో అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు.

ఐదేళ్లలో పేదలందరికీ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పెట్రోలింగ్ చేయిస్తామన్నారు. గృహ నిర్మాణ లక్ష్యాలను 2026 నాటికి పూర్తి చేస్తామని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. కాలనీల్లో పిల్లల సంఖ్యపై వివరాలు తెలుసుకుని ప్రభుత్వ పాఠశాలలూ ఏర్పాటు చేస్తామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మిస్తామని అన్నారు. లబ్ధిదారులకు మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఆర్‌డిఒ మాధవీలత, గృహ నిర్మాణ శాఖాధికారి కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.

మండలిలో మీ గొంతుగా నేను..

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీలు గెలుపొందారని గుర్తు చేశారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి, నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. మండలిలో ప్రజల గొంతుగగా పని చేస్తున్నాని, కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక బడ్జెట్ సమావేశాల్లో వాయిదా తీర్మానం ఇచ్చి ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్లకు రావాల్సిన రూ.22 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని చెప్పారు. పీఆర్సీపై అనేక పోరాటాలు చేసి తన గొంతుకను శాసన మండలిలో వినిపించామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో 3.46 లక్షల ఓట్లు ఉండగా తెనాలి నియోజకవర్గంలోనే 26 వేల ఓట్లు ఉన్నాయని, వీరంతా తనకు మద్దతుగా నిలవాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షులు కుసుమకుమారి, సిఐటియు జిల్లా నాయకులు ఎం.భావన్నారాయణ, కె.బాబుప్రసాద్, యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ మల్లేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, అధ్యక్షులు యు.రాజశేఖర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి, సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎవిఎన్ కుమారి, యుఈఈయు జిల్లా కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు, యుఎంహెచ్‌యు జిల్లా కార్యదర్శి జె.శ్యామ్, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శంకర్రావు, రిటైర్డ్ ఎంఇఓ కుటుంబరెడ్డి, తెనాలి పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యప్రకాశరావు, సోమయ్యశాస్త్రి, వెంకటసుబ్బయ్య, ఫణీంద్ర తదితరులు లక్ష్మణరావుకు మద్దతు తెలిపారు.

రూ.12.39 కోట్ల నకిలీ సిగరెట్లు, గంజాయి దగ్ధం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో అక్రమ రవాణాలో పట్టుబడి, పన్ను చెల్లించని విదేశీ, స్వదేశీ నకిలీ సిగరెట్లు, గంజాయి, చైనీస్ గార్లిక్‌లను కస్టమ్స్, సెంట్రల్ జి.ఎస్.టి అధికా రులు శుక్రవారం దగ్ధం చేశారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం లో గల జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ లోని ఇన్సినరేటర్ లో వీటిని కాల్చి బూడిద చేశారు. కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అందించిన వివరాల ప్రకారం..దగ్ధం చేసిన వాటిలో ప్యారిస్ బ్రాండ్ పేరుతో విదేశీ గుర్తులు గల సిగరెట్లు 65 లక్షల స్టిక్ లు వున్నాయి. వీటి వాటి విలువ రూ. 6.50 కోట్ల వరకు ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే పన్ను చెల్లించని స్వదేశీ సిగరెట్లు 57 లక్షల స్టిక్ లు వున్నాయని, వీటి విలువ రూ.2.73 కోట్లుగా నరసింహారెడ్డి తెలిపారు. నిషేధిత 2420 కేజీల గంజాయి కూడా పూర్తిగా కాల్చి వేయడం జరిగిందని, దీని విలువ రూ. 2 కోట్ల 96 లక్షలు వుంటుందన్నారు. వీటితో పాటు 20 లక్షల విలువ గల ఫంగస్ తో కూడిన 10 టన్నుల చైనీస్ గార్లిక్ ను కూడా నాశనం చేశామన్నారు. దగ్ధం చేసిన సిగరెట్లు, గంజాయి, గార్లిక్ లు పూర్తిగా నాశిరకంతో కూడుకున్న నకిలీ ఉత్పత్తులని, ఇవి ప్రజా రోగ్యానికి ఎంతో హానికరమని కమిషనర్ నరసింహా రెడ్డి వెల్లడించారు. వీటిని నిల్వ చేయడం, అమ్మడం చట్టరీత్యా నేరమన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శిక్షలు, జరిమానాలు ఉంటా యన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్టం కింద నమోదైన చట్టబద్ధమైన చిత్రాలు, హెచ్చరికలు, గడువు తేదీ, తయారీ దారు వివరాలు, బ్యాచ్ నెంబర్లను ప్రజలు గమనించాల న్నారు. నకిలీ సిగరెట్ ఉత్పత్తులను వ్యాపా రులు, ప్రజలు ప్రోత్సహించవద్దని కమిషనర్ కోరారు.

నకిలీ సిగరెట్లను దహనం చేస్తున్న అధికారులు

CHANGE OF NAME

I Varagani Boolakshmi (Old Name) W/o Srinivasa Rao, R/o Mandepudi Village, Amaravathi Mandal, Palnadu District. I have changed my name as **PERECHAR-LA VENKATA RATNA KUMARI W/o SRINIVASA RAO**. Here after my name is **PERECHERLA VENKATA RATNA KUMARI** (New Name) W/o SRINIVASA RAO

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 14వ అదనపు జిల్లా జడ్జి ఫ్యామిలీ కోర్టువారి దివ్యసముఖమునకు

F.C.O.P. No:363/2024

Between:-

Marneni Lakshman Rao, S/o. Malakondaiah, Flat No.202, Satyampride, Akkineni Women's Hospital Road, Bharati Nagar, Vijayawada-520008. .... పిటీషనర్

అండ్

Marneni Siva Parvathi, D/o. Dontineni Venkateswarlu, D.No:25-7-15/1, Sambasiva Nagar Colony, 31st Ward, Ponnuru-522124,Ponnuru Mandal, Guntur District. ... రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్ హాజరు నిమిత్తము పైకోర్టువారు. ది.06-02-2025వ తేదీకి వాయిదా ఉత్తర్వులు దయచేసియున్నారు. పై నెంబరు F.C.O.P లో రెస్పాండెంట్ ది.06-02-2025వ తేదీన ఉదయం గం॥10.30ని॥ లకు హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమందు తీర్మానించ బడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదాతేది: 06-02-2025

ఇట్లు

Marneni Lakshman Rao

మద్దాల మమత,

పిటీషనర్

IN THE COURT OF THE MOTOR. ACCIDDENT CLAIMS TRIBUNL SC /ST (P O A) ACT CUM III ADDL DIST JUDGE AT: KHAMMAM

I. A. No 1/2022

MATOP NO: 378/2015

Between:

Bhukya Lalu .... Claim Petitioner

And

1) U. Nageswar rao.

2)shri ram general insurance company ltd. Jaipur .....Respondents

To

Respondent no 1, 2

1) U. Nageswar rao, S/o rathaiah, Age:major. Owener of the DCM van bearing no AP-02-V-7255, R/o H. No 1-77 etukur, gunturu gunturu District. A. P

2) shri ram general insurance company Ltd, E/8 EPIP. RIIVO industrial area, sitapur jaipir, rajasthan-302022,is the respondent no2, vide policy no 10003/31/10/077343. valid from 25-8-2009to 24-8-2010,(service of summon through local branch office, khammam.

NOTICE

Take Notice that the above named claim petitioner have filed the above O.P. against the respondents claiming compensation. the above case is stands posted to 04-02-2025 for your appearance. Therefore, you are here by directed to appear before the Hon'ble court on 04-02-2025 at about 10.30 A.M in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you.

//By order of the court //

Tenkati venkateswarlu

Advocate, Khammam.

Cell 9848017262

అర్జున్ అవార్డు గ్రహీత దీప్తి జివాంజికు

ఎస్ఆర్ఎం రూ.40 లక్షల వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

తాను డిగ్రీ చదువుతున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అందిస్తోన్న సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని ఒలింపిక్స్ రజిత పతక విజేత, అర్జున అవార్డు గ్రహీత దీప్తి జివాంజి అన్నారు. కిందటి సంవత్సరమే తాను నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్ పొందాననీ, అప్పటి నుంచి యూనివర్సిటీ తనకు అన్నింటా తోడ్పాటు నందించడమే కాకుండా తన ఉన్నతికి ఎంతగానో దోహదపడిందన్నారు. శుక్రవారం ఉదయం ఆమెను ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం సత్కరించి రూ.40 లక్షల నగదు పారితోషికాన్ని అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్కార సభలో దీప్తి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడా రంగానికి ఎంతో సహకారం అందిస్తున్నాయనీ, పేద కుటుంబంలో పుట్టి ఆర్థిక ఇబ్బందులతో ఇక్కట్లు పడుతున్న తనకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందిస్తున్న ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యా పరంగానూ, ఆర్థికం గానూ సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్, వీసీ మనోజ్కుమార్ అరోరా, డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశీలతో పాటు తనను గైడ్ చేసిన శ్రీపతి, సుస్మిత లకు ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా మాట్లాడుతూ, తమ వర్సిటీ విద్యార్థిని అర్జున అవార్డును అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. స్పోర్ట్స్ డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశి మాట్లాడుతూ, 2024-25 సంవత్సరం కింద స్పోర్ట్స్ కోటాలో అడ్మిషన్లు పొందిన 13 మంది విద్యార్థులకు ఈ ఏడాది రూ. 70 లక్షల నగదు అవార్డులను రిపబ్లిక్ డే వేడుకల్లో అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా దీప్తి జివాంజి విజయ ప్రస్థానాన్ని తెలియజేస్తూ రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. అనంతరం యూనివర్సిటీలో త్వరలో జరిగే ఉద్గం జాతీయ క్రీడా పోటీల పోస్టర్ను దీప్తి జీవాంజి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐటీ మద్రాస్ ప్రొఫెసర్ డాక్టర్ శివప్రసాద్, విసి డాక్టర్ ప్రేమ్‌కుమార్, డీన్లు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నేను **పింగళి రేవతి, W/o.కోటేశ్వరరావు,** డి.నెం.25-16-117/1, కోదండరామయ్య హాస్పిటల్ వెనుక, చుట్టుగుంట దగ్గర, గుంటూరు-522004 నందు నివాసం ఉంటున్నాను. నేను **నా పాస్‌పోర్ట్ నెం. P0260128** ను గుంటూరు నుండి తెనాలికి బస్సులో ప్రయాణించే సమయంలో పోగొట్టుకొనినాను. ఎవరికైనా నా పాస్‌పోర్ట్ దొరికిన యెడల ఈ క్రింది నెంబర్‌కు సమాచారం ఇవ్వవలసినదిగా కోరుకుంటున్నాను.

పి.రేవతి, సెల్: 9030914498

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, బైపాస్ రోడ్డు బరంపేట, R/D No: 1-2-51, 3వ లైనుకు చెందిన లక్ష్మీశెట్టి బాలాజీ S/o పిచ్చిగిరి అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా చిలకలూరిపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందిన దస్తావేజు నెం. 3947/2012 కి చెందిన ఒరిజినల్ దస్తావేజులతో ది.20-01-2025న ద్విచక్ర వాహనంపై ఆర్డిఓ కార్యాలయం వద్దకు వెళ్లగా అక్కడ పడిపోయినవి. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ లో లేదా సెల్.నెం 9908038838 నందు సంప్రదించగలరు. అట్లు కాకుండా సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగ పరిస్తే చట్టపరంగా నేను తీసుకొను చర్యలకు బాధ్యులగుదురు.

BEFORE THE CHAIRMAN MACT-CUM-I ADDL. DIST. JUDGE AT SURYAPET

M.V.O.P. No:105 /2022

Between:

Mulkalapalli Krishnaiah. .....Petitioner

And

1)M.Rajesh (since Deceased),

2) Chagalamarri Srikanth,

3) Shriram General Insurance..

.... Respondents

To,

R-2: Chagalamarri Srikanth,

S/o Ramaiah, R/o.H.No.1-57, Bethala puram Vemuru Village,Balijapalli Mandal Tenali, Guntur Dist.

NOTICE

Please take notice in the above OP the case is Posted on 03.02.2025 for your appearance so yours appear in person or through counsel on 03.02.2025 at about 10-30 am before the court in case of your absence through mat- ter will be decided as exparte. "Published as per the order of the Hon'ble court"

Thandu Saidulu,

Advocate for Petitioner,

Suryapet.

Date.24.01.2025

Place: Suryapet

టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పెదకాకాని: విద్యార్థిని ఉపాధ్యాయురాలు విచక్షణ రహితంగా కొట్టిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని వెంకటకృష్ణాపురం గ్రామంలో జరిగింది, విద్యార్థి తండ్రి కనపర్తి మాణిక్యరావు కథనం ప్రకారం తమ కుమారుడు గ్రామంలోని సిద్ధార్థ స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్నాడని లెక్కల టీచర్ అలేఖ్య తన కుమారుడిని విచక్షణా రహితంగా కొట్టిందని , స్కూలు యాజమాన్యానికి చెప్పిన ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని టీచర్, స్కూలు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చేయాలని, పనులను ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టితో పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఏటిఅగ్రహారం, అంకిరెడ్డిపాలెం, నల్లపాడు, సైనికపురి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి పనులను పరిశీలించి, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు జిఎంసి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. డ్రైన్లు, రోడ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిం చాలని, ఆదిశగా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపునకు ముందే చేపట్టిన అభివృద్ధి పనులను నేరుగా పరిశీలిస్తామన్నారు. పనుల్లో నాణ్యత లోపాలు గమనిస్తే సంబందిత కాంట్రాక్టర్, పర్యవేక్షణ అధికారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తొలుత ఏటి అగ్రహారం మస్టర్ పాయింట్ ని పరిశీలించి కార్మికుల, కార్యదర్శుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. పర్యటనలో డిఈఈ సతీష్ కుమార్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - మంగళగిరి : బీసీల సంక్షేమానికి రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి పి పార్థసారథి అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులను ఆయన అభినం దించారు. బీసీల రక్షణ చట్టం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి ఒక్క బిసిలను పారిశ్రామికవేత్తగా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు, బీసీ సంక్షేమ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కే క్రాంతి కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దాణా గౌడ్ పాల్గొన్నారు.

పొన్నూరు ఎస్ఐ రాజ్‌కుమార్ సస్పెండ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పొన్నూరులో న్యాయవాది బేతాళం ప్రకాశరావుపై దాడి చేసి కొట్టారన్న అభియోగాలపై ఎస్ఐ రాజ్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనపై డిఎస్పి చేత విచారణ చేయించిన ఈ చర్య తీసుకున్నట్టు ఎస్పి తెలిపారు. అలాగే ఈ ఘటనలో భాగస్వామ్యం ముగ్గురు కానిస్టేబుళ్లపై క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా పొన్నూరు నుంచి వేర్వేరు ప్రాంతాలకు బదిలీ చేశామని తెలిపారు.

నల్లచెరువులో ఆకతాయిల ఆగడాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక నల్లచెరువులో లారీ స్టాండ్ వద్ద ఆకతాయిల ఆగడాలు పెచ్చుమీరిపోతున్నాయి. నల్లచెరువు మున్సిపల్ వర్కర్స్ కాలనీ లారీ స్టాండ్ లో కొందరు డ్రైవర్లు, ఓనర్లు మద్యం సేవిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వచ్చిపోయే ఆడవారిపై అనుచితంగా దురుసుగా ప్రవర్తిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం గుంటూరు నల్లచెరువు లోని మున్సిపల్ వర్కర్స్ కాలని లో ఉన్న మిని లారి స్టాండ్ లో కొందరు అకతాయిల ఆగడాలు పెరుగుతున్నాయని శుక్రవారం పలువురు మహిళలు ఫిర్యాదు చేశారు. రాత్రి అయితే లారీస్టాండ్ లోనే మద్యం సేవిస్తు ఆడవారిని ఇబ్బందులకు గురి అయ్యేలా ఇష్టం వచ్చినట్లు జుగుప్సాకరమైన పాటలు పెడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. గురువారం రాత్రి స్థానిక మహిళపై కొందరు అసభ్యంగా ప్రవర్తించడంతో వారు పోలీసులను ఆశ్రయించారు అయితే లారీ స్టాండ్ యజమానులు, డ్రైవర్లు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడంతో సంబంధిత డ్రైవర్ శుక్రవారం కూడా బాధిత మహిళ కుటుంబంపైకి దాడికి వచ్చాడు. దీంతో మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ జరిపారు. దోషులపై చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు మహిళలకు హామీ ఇచ్చారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- మాచర్ల

వెల్దుర్తి మండలం ఉప్పులపాడు గ్రామానికి చెందిన పల్లపాటి నాగేశ్వరరావు(30) అప్పుల బాధ తాళలేక గురువారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగేశ్వరరావు మద్యానికి బానిస అయ్యి అందిచోటల్లా అప్పులు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడటమే కాకుండా, తాగి వేధిస్తుండటంతో మూడేళ్ళ క్రితం భార్య అంజమ్మ పుట్టింటికి వెళ్ళిపోయింది. భార్య రాకపోవటం, అప్పులు భారం అవటంతో గ్రామానికి సమీపంలోని నర్సరీ పక్కనే వేపచెట్టుకు టవల్‌తో ఉరివేసుకొని చనిపోయాడు. మృతదేహాన్ని చూసిన స్థానికులు మృతునికి సోదరుడు వరసఅయ్యే సీతయ్యకు సమాచారం అందించారు. సీతయ్య వెల్దుర్తి పోలీసులకు పిర్యాదు చేశారు. మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.నాగేశ్వరరావుకు పిల్లలు లేరు.

దాడి కేసులో రౌడీషీటర్ అరెస్టు

ప్రజాశక్తి - తెనాలి

చిరు వ్యాపారి పై హత్యాయత్నం చేసిన రౌడీషీటర్ నూతలపాటి అరుణ్ కుమార్ అలియాస్ అరుణ్ ను పట్టణ టూ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సిఐ రాములు నాయక్ వెల్లడించిన వివరాల ప్రకారం ఐతానగర్ చెందిన రౌడీషీటర్ అరుణ్ కుమార్ గురువారం స్థానిక ప్రకాశం రోడ్డులో చిరు వ్యాపారం చేసుకునే మల్లెపాడు ప్రాంతానికి చెందిన శ్రీరామ్ రాజు పై విచక్షణారహితంగా స్కూటర్ తాళంతో దాడి చేశాడు. సమోసాతో పాటు బెల్లం టీ స్టాల్ నిర్వహిస్తూ శ్రీరామ్ రాజు జీవనం సాగిస్తున్నాడు. అతని షాపు వద్దకు కొద్దిరోజులుగా వచ్చి వెళుతున్న అయితా నగర్ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ అరుణ్ కుమార్ కొంతకాలంగా శ్రీరామ్ రాజుతో సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం తనను ఇంటి వద్ద నుంచి బార్ వద్ద దించాల్సిందిగా శ్రీరామ్ రాజుకు ఫోన్ చేశాడు. వెంటనే స్పందించిన శ్రీరామరాజు తన ద్విచక్ర వాహనంపై అరుణ్ కుమార్ ను పట్టణంలో ఓ బార్ వద్ద దించి వెళ్ళాడు. తిరిగి మధ్యాహ్న సమయంలో వచ్చి తనను ఇంటి వద్ద దించాలని చెప్పాడు. అయితే శ్రీరామ్ రాజు తిరిగి వెళ్లకపోవడంతో ఆగ్రహించిన అరుణ్ కుమార్ బాధితుని షాపు వద్దకు వచ్చాడు. శ్రీరామ్ రాజు ద్విచక్ర వాహనంపై ఎక్కి పాత ప్రభుత్వ వైద్యశాల ముందు ఉన్న రోడ్డులోకి తీసుకువెళ్లి అక్కడ అతనిపై దాడి చేసి, చెవి పై స్కూటీ తాళంతో తీవ్రంగా గాయపరిచాడు. క్షతగాత్రుడి భార్య ఘటనాస్థలికి చేరుకుని స్థాని కుల సాయంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించింది. చికిత్స పొందుతూ బాధితుడు శ్రీరామ్ రాజు ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడు 2017లో విజయవాడ మాచవరం పరిధిలో ఓ మర్డర్ కేసులో ఉన్నాడు. దీంతో అతని పై రౌడీ షీట్ ఓపెన్ చేసిన పోలీసులు దానిని తెనాలి టు టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసినట్లు సిఐ తెలిపారు. రౌడీ షీటర్ కదలిక పై నిఘా ఉంటుందని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు

కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలి : సిపిఎం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తులు ప్రమాదం పొంచి ఉన్న తరుణంలో కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని, అందులో భాగంగా నెల్లూరు జిల్లాలో 1, 2, 3 తేదీల్లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని కన్నెగంటి హనుమంతు ప్రజాసంఘాల భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల, ఇతర అన్ని రంగాల ప్రజల సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాల్సి ఉందని, ఈ అంశాలపై రాష్ట్ర మహాసభలో చర్చిస్తారని చెప్పారు. సిపిఎం మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్-6 హామీలను వెంటనే అమలు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో నాయకులు టి.సుబ్బయ్య, బి.వెంకటేశ్వర్లు, డి.భూలక్ష్మి, షేక్ బాబు, జి.కొండమ్మ, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో డ్రోన్‌తో గస్తీ

ప్రజాశక్తి - రాజుపాలెం

నేరాలు, అవాంఛనీయ ఘటనల నియంత్రణ కోసం మండలంలో రాత్రివేళ డ్రోన్‌తో గస్తీ, తనిఖీలు చేస్తున్నామని ఎస్‌ఐ కె.వేణుగోపాల్ తెలిపారు. నైట్ రౌండ్స్ సిబ్బంది నిరంతరం బీట్ పాయింట్లను తనిఖీ చేస్తూ దేవాలయాలు, ప్రార్థన మందిరాలు, ఎటిఎం కేంద్రాలు, బ్యాంకులు ఇతర ముఖ్య వ్యాపార సముదాయాల వద్ద సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతున్నామని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. బహిరంగంగా మద్యం తాగేవారిని కట్టడి చేయడంతోపాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పొన్నూరు న్యాయవాది బేతాళ ప్రకాష్‌పై దాడి చేసిన పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల్లో న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించారు. తాలూక ప్రాంగణంలోని న్యాయదేవత విగ్రహం వద్ద నిరసన తెలిపారు. న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, మద్దినేని వెంకట చలపతిరావు,షేక్ జానీభాషావలి, బి.రామిరెడ్డి, మన్నెం వెంకటేశ్వరరావు, ఆకుల నాగార్జున, యేసురత్నం, విజయ భరత్, నయన, రాజవరపు నరసింహారావు, తవ్వా హరనాథ్, బాదినేడి శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వర్లు ,రామాంజనేయులు పాల్గొన్నారు.

బాలికలను కాపాడుకోవడం సమాజం బాధ్యత

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఉన్నత స్థాయికి చేరడానికి విద్య ఉత్తమ సాధనమని, దాన్ని ఉపయోగించుకుని అందరూ అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థినులకు ఎంపిడిఒ రామకృష్ణ సూచించారు. బాలికా దినోత్సవంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు జెడ్‌పి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్య చదువుకోవడానికి ప్రభుత్వం వసతులు కల్పిస్తుందని, వాటిని ఉపయోగించుకొని లక్ష్యాలను చేరుకోవాలని చెప్పారు. తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మాట్లాడుతూ రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. ఎదిగే వయసులో రక్తహీనతతో పాటు పలు రకాల సమస్యలు వస్తాయన్నారు. వాటిని అధిగమించడానికి ప్రతి పాఠశాలకు వైద్య బృందం వస్తుందన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మున్ని మాట్లాడుతూ మహిళలు, బాలికలకు ఉన్న చట్టాలపై వివరించారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించారు. హెచ్‌ఎం కె.వెంకటరమణ, ఎపిఒ కోటేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి నాదెండ్ల

స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు దాసరి చిట్టిబాబు హాజరయ్యారు. బాలికను కాపాడుకోవడం సమాజ బాధ్యతన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం,

చదవనిద్దాం, కాపాడుకుందాం అని చెప్పారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి అనే పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షులు జి.యాకోబు, కార్యదర్శి పి.బుల్లిబాబు, సభ్యులు వి.చంద్రం, జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి డి.బుజ్జిబాబు, డి.శ్రీనివాసరావు, షేక్ బాజీ, పాఠశాల ఇన్‌ఛార్జి అధికారి రత్నకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

హక్కులపై బాలికలు అవగాహన పెంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు షేక్.ముక్తియార్ జానీ, డాక్టర్ ప్రవీణ్ అన్నారు. మాచర్ల మండలం కొప్పునూరు జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్య, బాలికల హక్కుల గురించి వివరించారు. లింగ వివక్షతను తొలగించాలంటే బాలికలకు విద్య ఎంతో అవసరమన్నారు. బాల్యవివాహాల వల్ల వచ్చే అనార్థాలు, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతులాహారం గురించి వరించారు. బాలికలు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగావుంటే బాలికా సాధికారత సాధ్యమని హెచ్‌ఎం ఐవి నాగమణి చెప్పారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, మహిళా సంరక్షకులు, పద్మావతి, మరియమ్మ, చంద్రకళ, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

స్థానిక జెడ్‌పి పాఠశాలలో డాక్టర్ ఆర్.శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వనజ, పరిమళ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికల హక్కులను, ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేశారు. హెచ్‌ఎం శాంతి, మహిళా పోలీసులు మౌనిక, సుజాత, అంగన్వాడీలు నాగేంద్రం, పార్వతి, ఆయుష్ సిబ్బంది వెంకటరామయ్య పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశీలించిన పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని పెదమక్కెనలో ప్రభుత్వ పాఠశాలలను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శుక్రవారం పరిశీలించారు. క్లస్టర్ ఆర్గనైజేషన్ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ ఏర్పాటు కోసం పాఠశాలలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పాఠశాలలను సందర్శించి విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం సత్తెనపల్లి జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రణాళిక ఉంటేనే బడ్జెట్ వస్తుందన్నారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలు రెండు నెలల్లో నూటికి నూరు శాతం సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో పలనాడు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, సత్తెనపల్లి ఆర్డీవో రమాకాంతరెడ్డి, సర్పంచ్ మందడపు అన్నపూర్ణమ్మ సాంబశివరావు, ఎంఇఒ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెదమక్కెనలో పిల్లలు అభ్యాస సామర్థ్యాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

నెల్లూరు జిల్లా జైలుకు కిషోర్ సోదరులు

ప్రజాశక్తి- మాచర్ల : టిడిపి నాయకులు కేశవరెడ్డి ఇంటిపై దాడి చేసి గాయపరిచిన కేసులో నిందితులైన మాచర్ల మున్సిపల్ మాజీ ఛైర్మన్ తురకా కిషోర్ అతని సోదరుడు శ్రీకాంత్‌ను పట్టణ పోలీసులు శుక్రవారం మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. వీరికి 14 రోజులు రిమాండ్ విధించగా పట్టణ పోలీసులు పటిష్ఠ బందోబస్తు మధ్య నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు.



ఎన్ఎస్పి ఈఈకి వినతి పత్రం ఇస్తున్న ఎ.ముప్పాళ్ల గ్రామస్తులు

అద్దంకి బ్రాంచి కాల్వపై డిఎల్ బ్రిడ్జి నిర్మాణం కోసం వినతి

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ల సమీపంలోని అద్దంకి బ్రాంచ్ కాల్వకు సంబంధించి 8.78 కిలోమీటర్ వద్ద ఉన్న ఎస్‌ఎల్ బ్రిడ్జి స్థానంలో డిఎల్ (డబుల్) బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎన్ఎస్‌పి ఈఈ డివి సుబ్బారావు, డిఈ విజయలక్ష్మికి గ్రామస్తులు శుక్రవారం విన్నవించారు. ఎ.ముప్పాళ్ల, ఈపూరు, పరిసర గ్రామాల ప్రజలు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటకు వెళ్లాలంటే ఇదే రోడ్డు మార్గాన వెళ్తారని, ఎ.ముప్పాళ్ల, బుచ్చిపాపన్నపాలెం గ్రామాల వారు పొలాలకు నిరంతరం బ్రిడ్జిపై నుండి రాకపోకలు కొనసాగిస్తారని వివరించారు. బ్రిడ్జి ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని, ఆ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో బ్రిడ్జిపై నీరు ప్రవహిస్తాయని, ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి అడుగుభాగాన పెచ్చులూడి ఉందని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, డీసీ చైర్మన్ గడిపూడి వేణుగోపాలరావు, టిడిపి మండల అధ్యక్షులు టి.బాలయ్య, విడవలపాటి హనుమయ్య, లింగా శివ పాల్గొన్నారు.

తెగ కమ్మేస్తున్న పొగమంచు!

ప్రజాశక్తి - దాచేపల్లి : పట్టణంలోని అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై శుక్రవారం తెల్లవారుజాము నుండి ఉదయం 9 గంటల వరకు పొగమంచు తెగ కురిసింది. మంచు కారణంగా వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో పొలం పనులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. 9 గంటల వరకూ వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వచ్చింది.

సూర్యఘర్ 300 యూనిట్ల కేటాయింపు

ప్రజాశక్తి - దాచేపల్లి : మండలానికి ప్రభుత్వం 300 సిఎం సూర్యఘర్ యూనిట్లను కేటాయించినట్లు వెలుగు ఎపిఎం కొమ్ము రవి తెలిపారు. ఈ మేరకు స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు 100 యూనిట్లు, జనరల్‌కు 150 యూనిట్లు, ఐదు ఎకరాల వ్యవసాయ భూమి రైతులకు 50 యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై లభించే ఈ యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఉచిత విద్యుత్ పొందొచ్చని చెప్పారు.

పసుపు రైతుల పరిహారంపై అధికారుల్లో కదలిక

కోల్ట్‌స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత పసుపు రైతుల బాండ్లు పరిశీలన

మార్చి 31లోగా పరిహారమివ్వకుంటే ఆందోళన బాట : ఏపి రైతుసంఘం

ప్రజాశక్తి దుగ్గిరాల

రైతుసంఘాల ఆందోళన నేపధ్యంలో అగ్నిప్రమాద బాధిత పసుపు రైతుల పరిహారం విషయంలో అధికారుల్లో కదలిక వచ్చింది. శుక్రవారం దుగ్గిరాలలో వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో శుభం మహేశ్వరి కోల్ట్‌స్టోరేజీ అగ్ని ప్రమాదంలో పసుపు పంట దగ్ధమై నష్టపోయిన రైతుల బాండ్లను పరిశీలించారు. అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్ ఆధ్వర్యంలో అధికారుల యంత్రాంగం మూడు బృందాలుగా పరిశీలన చేపట్టారు. తొలుత ఒరిజనల్ బాండ్లును కోల్డ్ స్టోరేజ్ యజమాని పరిశీలించారు. అనంతరం ఇన్స్యూరెన్స్ కంపెనీ, మార్కెటింగ్ శాఖ, రెవెన్యూ సిబ్బంది ఆ బాండ్లను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతు 122 మంది రైతుల నుండి బాండ్లు నకలు తీసుకున్నామని, మరో రెండు రోజులు పరిశీలన కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఐ సునీత, మార్కెటింగ్ శాఖ ఏడి రాజబాబు స్థానిక మార్కెటింగ్ యాడ్ సెలెక్షన్ గ్రేట్ సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు, మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతు మార్చి 31వ తేదీ లోపు పరిహారం బాధిత

మార్కెటింగ్ యార్డు వద్ద రైతు సంఘం నాయకులు

రైతులకు ఇవ్వకుంటే ఆందోళన చేపడతామని తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డు వద్ద రైతుల బాండ్ల పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ఐదు నెలల క్రితం మంత్రుల సమక్షంలో క్వింటాళ్ రూ.7వేలు నష్టపరిహారం ఇచ్చేందుకు జరిగిన ఒప్పందం ఇంతవరకు అమలు కాలేదన్నారు. ఈనెల 20వ తేదీ ఇన్స్యూరెన్స్ కార్యాలయం ముట్టడి చేస్తామని తెలిపిన నేపధ్యంలో అధికారులు స్పందించి బాండ్లను పరిశీలించే ప్రక్రియ మొదలుపెట్టారన్నారు. రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ

హాజరైన రైతులు, బాండ్ల పరిశీలిస్తున్న అధికారులు (ఇన్‌సెట్)

ప్రతిసారి రైతుల నుండి బాండ్లను పరిశీలిస్తున్నామంటున్నారు అసలు ఏం జరుగుతుందో తెలియటం లేదన్నారు. సెప్టెంబరు నెలలో వచ్చిన వరదలకు లంక రైతాంగం బాగా నష్టపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. న్యాయం జరగక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వెంటనే వెంటనే నష్టపరిహారం అందజేయాలన్నారు. రైతు సంఘ నాయకులు ములకా శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ రైతు సంఘం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. మళ్ళీ రైతులు రోడ్డున పడే పరిస్థితి తీసుకురాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెడ్పి బాలరాజు రైతులు ఎన్ చంద్రశేఖరరావు, కే రామస్వామి, బి రంగారెడ్డి బసవయ్య, జానారెడ్డి, జీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో రాజధాని పనులు ప్రారంభం

హైకోర్టు భవనాల పునాదుల్లో నీటితోడివేత పనులను పరిశీలించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తుళ్లూరు

ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులు ప్రారంభిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి నారాయణ చెప్పారు. రాజధాని పనులకు సంబంధించి ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచామ న్నారు. జనవరి లోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి రెండవ వారంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. న్యాయపరమైన అంశాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమవుతోందన్నారు. రాజ ధానిలో శాశ్వత సచివాలయం, హైకోర్టు భవనాల పునాదులలో నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, 2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5లో ఒకటిగా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించామన్నారు. అధికారులు, ఉద్యోగులు, జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4,053 అపార్ట్మెంట్లు పనులు ప్రారంభించామని చెప్పారు. మాపై కక్షతో గత ప్రభు త్వం నిర్మాణాలు ఆపేసిందన్నారు. అసెంబ్లీ ని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి సమావేశాల నిర్వహణతో పాటు మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా చేయాలని, రాష్ట్ర స్థాయి అధికారులు అందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్‌లు డిజైన్ చేశామని చెప్పారు. కోటి 3 వేల చదరపు అడుగులతో భవ భవనాలు డిజైన్ చేసి పనులు ప్రారంభిం చామని, గత ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ నీళ్ళలో పెట్టేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేయించామని మంత్రి చెప్పారు. విద్యుత్ లైన్ లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్ లో ఉండేలా డిజైన్ చేశామన్నారు. గత ప్రభుత్వం మొత్తం అడవిగా మార్చేసిందన్నారు. మూడేళ్ళ లో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పంటలు తొలగించొద్దని మంత్రికి రైతుల వినతి

రాజధాని ప్రాంతంలోని ఉద్దండ రాయునిపాలెం, వెలగ పూడి తదితర గ్రామాలకు చెందిన రైతులు పంటలను తొలగిం చవద్దని మున్సిపల్ శాఖా మంత్రి పి నారాయణను కోరారు. రాజధాని పనులను పరిశీలించడానికి వచ్చిన మంత్రిని రైతులు కలిశారు. పశువుల మేత కోసం జొన్న, పిల్లి పెసర లాంటి పంటలను వేయడం జరిగిందని, కొద్దిమంది వేరే పంటలను సాగు చేస్తున్నారని అన్నారు. పంటలు అక్రమ ంగా సాగు చేస్తున్నా రంటూ సిఆర్‌డిఏ అధికారులు దున్ని వేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి మాట్లాడుతూ రాజధాని నిర్మాణ పనుల్లో భాగంగా నిర్మి స్తున్న రహదారుల నిర్మా ణంలో అడ్డుగా ఉండే పంటలను తొల గించక తప్ప దన్నారు. మిగిలిన చోట్ల పంట లను రెండు నెలలలోగా తొలగిం చాలని రైతులకు సూచించారు.

పొగాకు పొలాన్ని పరిశీలించిన టుబాకో బోర్డు సభ్యులు

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండలంలో శుక్రవారం పొగాకు బోర్డు డైరెక్టర్లు, సభ్యుల బృందం పంటల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ఉప్పల పాడు గ్రామంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పొగాకు పంట పండిస్తున్న పెండ్యాల హరిబాబు పొలాన్ని పరిశీలించారు. టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ మాట్లాడుతూ పొగాకు పంటలో ఆధునిక నూతన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో భాగంగా తాము క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టామని తెలిపారు. రైతు హరిబాబు ఆధునిక పద్ధతులతో పండించ డాన్ని అభినందించారు. పంట నాణ్యత బాగుంద న్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పొగాకు బ్యారెన్లను ప్రారంభించారు. పొగాకు పంట ధరకు సంబంధించి రైతులు వారిని అడగగా అంతర్జాతీ యంగా పొగాకుకు ఉన్న డిమాండ్‌ను బట్టి ధర ఉంటుందని. పొగాకు బోర్డు అనుమతించిన పంట వరకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు సభ్యులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

వేతనాలివ్వకుంటే ఏం తిని బతకాలి..?

సిఆర్‌డిఎ గ్రీవెన్స్‌లో అధికారులకు పారిశుధ్య కార్మికుల వినతి

సమస్య పరిష్కరించాలని సంఘం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రతి నెలా జీతం వేయాలని అధికారులను వేడుకోవాల్సి రావడం శోచనీయమని, జనవరి నెల ముగుస్తున్నా ఇంత వరకూ డిసెంబర్ నెల జీతం వేయకుంటే కార్మికులు ఎట్లాబ్రతుకుతారని, రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి సిఆర్‌డిఎ అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో కార్మికులతో కలసి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. కార్మికుల డిసెంబర్ నెల పెండింగ్ జీతాన్ని చెల్లించేలా చర్యలు తీసుకోవాని కమిషనర్‌ను కోరారు. ప్రజలంతా సంక్రాంతి పండుగ చేసుకుంటే, రాజధాని గ్రామాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు మాత్రం జీతం అందక పండుగ చేసుకోలేకపోయారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీతాలు చెల్లించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీ నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని, రాజధాని గ్రామాల పారిశుధ్య కార్మికుల జీతాలు ప్రతి నెలా సక్రమంగా చెల్లించాలని అన్నారు. పారిశుధ్య కార్మికులను అప్కాస్‌లోకి తీసుకుని జీతభత్యాలు పెంచాలన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం రాజధాని పారిశుధ్య కార్మికులకు

సిఆర్‌డిఏ అధికారులకు వినతి పత్రం ఇస్తున్న ఎం రవి, పారిశుధ్య కార్మికులు

సామాజిక పెన్షన్ ఇచ్చిందని , వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్‌ను నిలిపివేసిందని, నిలిపివేసిన సామాజిక పెన్షన్‌ను తిరిగి కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలని రవి కోరారు. గ్రీవెన్స్ లో డి సి డి వో బొర్రా శ్రీనివాసరావుకు అర్జీ అందజేసిన వారిలో రవితోపాటు రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షురాలు సిహెచ్ సుశీల, నాయకులు లేళ్ల సుఖవేణి, పేరం బాబురావు తదితరులు ఉన్నారు.

అక్షయ పాత్ర కిచెన్‌ను సందర్శించిన భువనేశ్వరి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలోని అక్షయపాత్ర ఫౌండేషన్ సెంట్రలైజడ్ కిచెన్ (కేంద్రీకత వంటశాల) ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ, ప్రభుత్వ మధ్యాహ్న భోజనం ఎండిఎం పథకమైన "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం" ద్వారా 30,000 మంది పిల్లలకు ఇక్కడి నుండి దాదాపు 25 వాహనాలతో ఇన్సులేటెడ్ కంటైనర్లలో ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందిస్తుంది అన్నారు. శుక్రవారం వారు బియ్యం శుభ్రపరిచే యంత్రాన్ని ప్రారంభించారు. ఈ యంత్రం ద్వారా బియ్యం నాణ్యత శుభ్రపరచే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది పిల్లలకు అత్యంత నాణ్యమైన ఆహారాన్ని పొందడానికి సహాయపడుతుంది. కార్య క్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, అక్షయ పాత్ర మంగళగిరి ప్రెసిడెంట్ వంశీధర దాస, రఘునందన్ దాస, టిటిడి పాలకమండల సభ్యులు తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆశాభాల తదితరులు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న బూరగ వెంకటేశ్వరరావు

పుష్కరాల్లో తొలగించిన ఇళ్లను నిర్మించి ఇవ్వాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కృష్ణా పుష్కరాల సందర్భంగా తాడేపల్లి పట్టణ పరిధిలోని ఇల్లు తొలగించిన బాధితులందరికీ ప్రభుత్వం ఇళ్లు నిర్మించి వెంటనే ఇవ్వాలని సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ పరిధిలోని పోలకంపాడులో ఇళ్ల బాధితులతో సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుష్కరాలు జరిగి 9 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ తాడేపల్లి పట్టణ పరిధిలోని ఇల్లు తొలగించిన బాధితులకు ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి, ప్రభుత్వం, అధికారులు మాట తప్పారని అన్నారు. వెంటనే రెండు సెంట్లు చొప్పున బాధితులకు ఇళ్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు కే మేరీ, కాళిదాసు, రాము, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు 13 మద్యం దుకాణాలు

లాటరీ ద్వారా కేటాయింపులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో 10 శాతం మద్యం దుకాణాలు కల్లుగీత కార్మిక కుటుంబాలకు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు జిల్లాలోని ఆయా కులాలకు 13 దుకాణాలను కేటాయిస్తూ జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ శుక్రవారం లాటరీ తీశారు. కలెక్టరేట్‌లోని జరిగిన ఈ లాటరీలో గౌడ కులస్తులకు దుకాణాలను కేటాయించారు. గుంటూరు, కాకుమాను, కొల్లిపర, మంగళగిరి, మేడికొండూరు, పెదకాకాని, పెదనందిపాడు, ఫిరంగిపురం, పొన్నూరు, ప్రత్తిపాడు, తెనాలి, తుళ్లూరు, వట్టిచెరకూరు ప్రాంతాల్లోని దుకాణాలను గౌడ కులస్తులకు ఎంపిక చేస్తూ లాటరీ ప్రక్రియను చేపట్టారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసులు, జిల్లా అధికారి వి.అరుణకుమారి, ఈ.మారయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-అచ్చంపేట
గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఇన్‌ఛార్జి ఎంపిపి జి.నరసింహారెడ్డి సూచించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాస అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని పలువురు ప్రస్తావించగా.. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ రామారావు మాట్లాడుతూ వారం రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు లబ్ధిదారులు, రైతులు వినియోగించుకునేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఎంపిపి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తెల్లమేకల నాగరాజు, వైద్యులు ఈన్వారావు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఓటర్ల దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - దాచేపల్లి
జాతీయ ఓటర్ల దినోత్సం సందర్భంగా ప్రజలను చైతన్యపరిచేలా శనివారం భారీ ర్యాలీ చేపట్టాలని డిప్యూటీ తహశీల్దారు రాజు సూచించారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లను ప్రభావితం చేసేలా బిఎల్‌వోలు ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట అప్పారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - మాచర్ల
పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో కళాకారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జాతీయ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టిపాలెం వెంకటేష్, జాంబవరాజు కోరారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్ కిరణ్ కుమార్‌కు కళాకారులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న కళాకారుల కాలనీలో రోడ్లు, సైడ్ కాలువలు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇళ్లు లేని వారికి స్థలాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఖమ్మంపాటి దానం, ఆలేటి రత్నం, దాసరి అంజమ్మ, జె.అంజలి తదితరులు పాల్గొన్నారు.

'ఇమామ్‌లకు గౌరవ వేతనాలు చెల్లించేదెప్పుడు?'

ప్రజాశక్తి - దాచేపల్లి
మసీదుల్లో నమాజ్ చదివించే ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలు విడుదల చేయాలని నగర పంచాయతీ కౌన్సిలర్ షేక్ షరీఫ్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలలుగా గౌరవ వేతనాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ ఉపవాస మాసం మార్చి ఒకటో తేదీ నుంచి ప్రారంభం అవుతుందని.. ఆ సందర్భంగానైనా గౌరవ వేతనాలు విడుదల చేసి ముస్లిం ప్రజల్లో ఆనందం నింపాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
సైబర్ నేరాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన అవసరమని సీఐ హైమారావు తెలిపారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని కాసు బ్రహ్మానందరెడ్డి కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్‌ఎస్‌డి (నేషనల్ సెక్యూరిటీ డేటా బేస్ సంస్థ) చీఫ్ కౌన్సిలర్ కె.ప్రదీప్ హాజరై వివిధ అంశాలపై వివరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ సైబర్ బాధితులు 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి, శివ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ

సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి-ఈపూరు
మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా తెగుళ్లను నివారించవచ్చని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లి, ఎ.ముప్పాళ్ల గ్రామాలలో మిరప పంటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. నల్ల తామర అధికంగా ఉందని గుర్తించి, నివారణకు పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు ఉద్యాన శాఖ అధికారి దాసరి నవీన్ కుమార్, సహాయకులు ఏలియా యతేంద్ర నాగరాజు, షేక్ సల్మా ఉన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి-నకరికల్లు
విద్యార్థులు ఆధునిక యుగంలో డిజిటల్ టెక్నాలజీ రంగంలో ముందుండాలని నరసరావుపేట ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ భవ్య భారతి తెలిపారు. నకరికల్లులోని ఎంపిపి ప్రధాన పాఠశాలకు శుక్రవారం రూ.60 వేల విలువైన కంప్యూటర్, టేబుల్‌ను ప్రధానోపాధ్యాయులు స్వామికి అందజేశారు. కార్యక్రమంలో మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ కామేశ్వరరావు, పవన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలాజీ ఆరోగ్య వరప్రసాదినికి రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ తన పుట్టిన రోజు సందర్భంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని వైద్యసేవలకు రూ.10 లక్షల విరాళం అందజేశారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడమే తమ అభిమతమని తెలిపారు.

యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్, యువత, నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు సాగుతోందని చెప్పారు.

26న నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి - వినుకొండ
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న వినుకొండలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ప్రతినిధులు జీవీ రమణారావు, కోటేశ్వరరావు, రమేష్ తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్ద ఎత్తున శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గుంటూరు శంకర కంటి ఆస్పత్రి సహకారంతో రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వనున్నారని తెలిపారు.

పేదలకు అండగా నిలవడమే ధ్యేయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్
మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో ఇటీవల అనారోగ్యానికి గురై పిడుగురాళ్లలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన పెంటిబోయిన స్నేహిత అనే బాలిక కుటుంబానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి రూ.40 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండాల శ్రీనివాస్ యాదవ్, బసివిరెడ్డి, సత్తిబాబు, నూకరాజు, బాలస్వామి, చిట్టి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-పెదకూరపాడు
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా స్థాయిలో నరసరావుపేట మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన పోటీలలో పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాటలు, క్విజ్, డిబేట్ తదితర పోటీల్లో ఇ.అక్షయ, జె.బ్లెస్సీ, కె.హేమంత్‌రెడ్డి, అశోకరెడ్డి, కె.దివ్య ప్రతిభ చూపారని హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ పున్నారావు తెలిపారు. వీరిని ప్రత్యేకంగా అభినందించారు.

నియోజకవర్గ అభివృద్ధిపై వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ.. కోటప్పకొండ త్రికోటేశ్వరుని చిత్రపటాన్ని ప్రదానం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వినతి పత్రాలు అందజేశారు. కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్ల గురించి వివరించారు. కొత్తపాలెం నుంచి కోటప్పకొండ వరకు వెళ్లే రహదారి నిర్మాణానికి రూ.4 కోట్లను మంజూరు చేయడం పట్ల ఉప ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు.

ఇళ్ల మధ్య మాంసం దుకాణాలతో ఇబ్బందులు

ప్రజాశక్తి-నకరికల్లు
మండల కేంద్రమైన నకరికల్లులోని పాతూరు మార్గంలో పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఇళ్ల మధ్య చికెన్ షాపులు నిర్వహిస్తుండడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రహదారిపై అడ్డుగా బెంచీలు వేసి శుక్రవారం నిరసన తెలిపారు. చికెన్ షాప్ ల నిర్వహణ, వ్యర్థాల దుర్గంధంతో ఇళ్లలో ఉండలేక పోతున్నామన్నారు. గతంలో ఎన్నోసార్లు పంచాయతీ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పరిటాల, ధూళిపాళ్లలకు నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్
టిడిపి నాయకులు పరిటాల రవీంద్ర, ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమం సత్తెనపల్లి పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. రఘురాంనగర్ ప్రజావేదిక వద్ద దివంగత పరిటాల రవీంద్ర, ధూళిపాళ్ల వీరయ్యచౌదరి చిత్రపటాలకు టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యెలినేడి రామస్వామి, కంబాల వెంకటేశ్వరరావు, రాంబొట్లుడే తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణ తప్పనిసరి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
నిత్యం దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల పలు అనారోగ్య సమస్యలు తగ్గుతాయని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యంలో ఎస్ఎస్ డెంటల్ హాస్పిటల్ సహకారంతో శుక్రవారం స్థానిక సత్యసాయి విద్యావిహార్‌లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన ఆయన.. క్లబ్ నిర్వహిస్తున్న సేవలను అభినందించారు. అనంతరం డాక్టర్ హరీష్, వంశీకృష్ణ 450 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి జక్కా శ్రీనివాసరావు, క్లబ్ ప్రతినిధులు సీహెచ్ వెంకటేశ్వర్లు, చంద్ర శేఖర్ రెడ్డి, అంకా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-చేబ్రోలు
జాతీయ బాలిక దినోత్సవాన్ని చేబ్రోలు ఎస్ఎన్జీ హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఐ డి.వెంకటకృష్ణ మాట్లాడుతూ ఆడపిల్లలు దేశానికి గర్వకారణమన్నారు. వారి రక్షణ మన అందరి బాధ్యతని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ బాలికలకు పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎంవిఎన్ దుర్గ, ఎస్.శ్రావణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుగ్గిరాల : ఆడపిల్లలు ఆరోగ్యవంతంగా విద్యను కలిగి ఉంటేనే సమాజం బాగుంటుందని స్థానిక పీహెచ్సీ వైద్యురాలు ఐ.ఇందిర అన్నారు. జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శోభాదేవి తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ : ఐసిడిఎస్ ప్రాజెక్ట్, చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్- క్రాఫ్ సంయుక్తంగా జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి కె.సమత వాణి మాట్లాడుతూ లింగ అసమానత, బాల్య వివాహాలు నేడు బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు అని తెలిపారు.

తెనాలిరూరల్ : రూరల్ గ్రామం కొలకలూరులో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో కొలకలూరు పంచాయతీ సెక్రటరీ పొన్నెకంటి జయదేవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా పోలీసులు జి ప్రగతి, ఎంమల్లిక తదితరులు పాల్గొన్నారు.

తెనాలిరూరల్ : రూరల్ గ్రామం బుర్రిపాలెం-3 అంగన్వాడీ కేంద్రంలో బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఆడపిల్ల తల్లిని సన్మానించి చిన్నారి పేరున ఒక మొక్క నాటినట్లు తెనాలి సిడిపిఓ ఎం.సునీత తెలిపారు. సూపర్వైజర్ కె.యామిని, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదనందిపాడు: పెదనందిపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆడపిల్లలను రక్షిద్దాం, ఆడపిల్లలను చదివిద్దాం కార్యక్రమం నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్.లక్ష్మీదుర్గ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వై.రాజ్యలక్ష్మి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి
మంత్రి లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి ఇందిరానగర్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో స్థానిక టీడీపీ నాయకులు అవ్వారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయ భారతి, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమానికి ఠాకూర్ నిరంతర కృషి

ప్రజాశక్తి-మంగళగిరి
పేదలు, బడుగుల అభివృద్ధికి కర్పూరీ ఠాకూర్ నిరంతర కృషి చేశారని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఠాకూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ ఠాకూర్ సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలా అశోక్, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాపురం కనకారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కొమ్మువరపు భాను ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, జిల్లా మహిళా కన్వీనర్ స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో కోటప్పకొండ షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్
కోటప్పకొండ స్థల పురాణం ఆధారంగా తెనాలికి చెందిన యువ దర్శకులు షార్ట్ ఫిల్మ్ రూపొందిస్తున్నారు. ప్రముఖ జానపద నటులు నరసింహరాజు శివుడిగా నటించిన సన్నివేశాలను శుక్రవారం యువ దర్శకులు నరేష్ దోనె, మణివరన్‌లు చిత్రీకరించారు. మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు లక్షలాది భక్తులు తరలిరావడానికి గల కారణాలను విశ్లేసిస్తూ వాస్తవ స్థల పురాణాన్ని అందమయిన దశ్యరూపంగా చిత్రీకరిస్తున్నట్లు చెప్పారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా టిడిపి ప్రాతూరు గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో శుక్రవారం 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. టిడిపి తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, అరవపల్లి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. అనంతరం 500 మందికి అన్నదానం నిర్వహించారు.

తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి పరిధి కాజలో శుక్రవారం ఈగల్ మార్షల్ ఆర్ట్ క్లబ్ లో తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. తైక్వాండో నేషనల్ రిఫరీ, మాస్టర్ చిల్లపల్లి నరేంద్ర కుమార్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

పట్టణంలో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-మంగళగిరి
పారిశుధ్య సమస్యల పరిష్కార చర్యల్లో భాగంగా నగరపాలక సంస్థ 12వ సచివాలయ పరిధి రత్నాల చెరువులో మంగళగిరి నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.ఆలీబాషా శుక్రవారం పర్యటించారు. రోడ్లు, మురుగు కాలువల సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

చిత్రలేఖనం పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి
స్థానిక ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హై స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని బంగారు పతకాలను గెలుచుకున్నారు. పూణేలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ అండ్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ వారు 2024-25 సంవత్సరానికి గాను ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి టాలెంట్ సెర్చ్ ప్రోగ్రాంలో చిత్రలేఖనంలో పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి మన్యం బద్రీనాథ్, ఏడవ తరగతి విద్యార్థిని ఎస్ కౌసర్ పఠాన్, ఆరవ తరగతి విద్యార్థిని పిల్లి ఐశ్వర్య పాల్గొని సత్తా చాటారు. నిర్వాహకులు పంపిన ప్రశంస పత్రాలు, బంగారు పతకాలను శుక్రవారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి చేతుల మీదగా విద్యార్థులకు అందించారు. పాఠశాల హెచ్ఎం సునీత, చిత్రలేఖనం ఉపాధ్యాయులు బి.వెంకట్ పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలి
స్థానిక చెంచుపేట నెహ్రూ నికేతన్ లిటిల్ వండర్స్ పాఠశాలలో స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ పేరిట విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి పర్యవేక్షణలో విద్యార్థులు గణితం, సైన్స్, ఇంగ్లీష్, సోషల్ స్టడీస్ పాఠ్యాంశాలపై వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శనను సందర్శించిన వారికి విద్యార్థులు తాము తయారుచేసిన పాఠ్యాంశాలపై వివరించారు. పౌష్టికాహారం, పండ్లు, ఆకుకూరలు తినడం ద్వారా శరీరానికి లభించే పోషకాలను వివరిస్తూ ప్రదర్శించిన పాఠ్యాంశాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ మారుతున్న విద్యా బోధనకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఇలాంటి ప్రదర్శనలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి-మంగళగిరి
ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన కార్మికుల రిలే దీక్షలు

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్
తమకు రావలసిన నష్టపరిహారం కోసం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎసిసి కార్మికుల రిలే దీక్షలు శుక్రవారంతో 52 రోజుకు చేరాయి. ఈ దీక్షలను కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. దీక్షల్లో అన్వేష్ కుమార్, సుబ్బారావు, పి.సామేలు, సాంబ శివ రావు కూర్చొన్నారు. కె.ఆదినారాయణ, గురవయ్య, శారమ్మ, టి.దుర్గా భవాని, లక్ష్మి, ధనమ్మ, సుభాని, ఇమంబి, ఎస్.కె ఆరిఫ్, జీకే మూర్తి తదితరులు సంఘీభావం తెలిపారు.

మండలాన్ని అభివృద్ధి దిశగా నడపాలి

ప్రజాశక్తి-పెదనందిపాడు
మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శివాలయ మండపంలో శుక్రవారం మండల అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులు క్లస్టర్ విధానంలో పనిచేయాలని చెప్పారు. అనంతరం అబ్బినేని గుంటపాలెంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లు ప్రారంభించారు. అన్నవరం లో జరిగిన గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుంటి లక్ష్మీదేవి, తహశీల్దార్ పి.శంకర్ బాబు, నాయకులు రావి శివరామకృష్ణయ్య, దివ్వి నాగరాజు, బత్తిన వేణు, మాదినేని శౌరిబాబు, మండల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల రక్తదానం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
మంగళగిరి శాసనసభ్యులు.. మంత్రి లోకేష్ జన్మ దినోత్సవం సందర్భంగా ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి టీడీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని పార్టీ నాయకులు నిర్వహించారు. 94 మంది నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదాన చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మా రెడ్డి కిరణ్, గుండిమెడ రమేష్ బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. టీడీపీ నాయకులు కొల్లి శేషు, నాయకులు పటాన్ కాసింఖాన్, రాజశేఖర్ రెడ్డి, కానుగోలు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ధూళిపాళ్ల ట్రస్టుకు విరాళం

ప్రజాశక్తి-చేబ్రోలు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రెవెన్యూ శాఖామంత్రి, దివంగత ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా సంగం డెయిరీ పాలకవర్గ సభ్యులు రూ.7,02,000లు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్టుకు అందజేశారు. ఈ మేరకు చెక్కును పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యులు, డి వి సి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సకాలంలో గుర్తిస్తే వ్యాధి నివారణ సులువే..

ప్రజాశక్తి-దుగ్గిరాల
తెనాలి ఏఎస్ఎన్ ఫార్మసీ కాలేజీ విద్యార్థులు శుక్రవారం మండలంలోని మోరంపూడి గ్రామంలో ఉన్న గ్రేటర్ విద్యాసంస్థలు, వైద్యశాలలో కుష్టు వ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాధిని ఎలా జయించాలి, ఇతరులకు సంక్రమించకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై వివరించారు. సకాలంలో చికిత్స పొందినట్లయితే సమాజంలో సుఖవంతంగా అందరితో కలిసి జీవించవచ్చని చెప్పారు. అనంతరం వ్యాధిగ్రస్తులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కెవి రమణ, గ్రేటనాల్టీస్ డైరెక్టర్ వంగర హేమ్ చంద్, కరస్పాండెంట్ ఉదయార్క తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం ఉద్యమం

ప్రజాశక్తి- మంగళగిరి
ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల చట్టం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని సోషలిస్ట్ కూటమి రాష్ట్ర అధికార ప్రతినిధి పి.వెంకటరావు అన్నారు. శుక్రవారం మంగళగిరి ప్రెస్ క్లబ్ లో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సోషలిస్ట్ కూటమి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా సదస్సు నిర్వహించారు. కె.అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల వెనుకబడిన కులాల ప్రజలు కొంతమేరకు లబ్ధి పొందారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల నిరుద్యోగ సమస్య రోజురోజుకూ ఽ పెరిగిపోతోందని తెలిపారు. ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీనికోసం పేద ప్రజలంతా ఐక్యంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నవీన్, ఎల్.జయబాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-తెనాలి
స్థానిక పురపాలక సంఘ పరిధిలోని 27, 28వ వార్డులలో శుక్రవారం నిర్వహించిన పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని, శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు బోయపాటి అరుణ, యాతాటి అనిల్, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్లమూడిలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-చేబ్రోలు
సంగం డెయిరీ మాజీ చైర్మన్ దివంగత ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 31వ వర్ధంతి సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామంలోని పంచాయితీ కార్యాలయం వద్ద ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డివిసి హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో సంగం డెయిరీ చైర్మన్, పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

26న జంతుబలి నిషేధం

ప్రజాశక్తి-తెనాలి
ఈనెల 26న రిపబ్లిక్‌డే సందర్భంగా పట్టణంలో జంతు వధ, చేపల విక్రయాలను నిషేధిస్తున్నట్లు కమిషనర్ బి.శేషన్న శుక్రవారం తెలిపారు. మాంసం దుకాణాలు మూసివేయాలని, హోటల్స్, రెస్టారెంట్లలో నాన్‌వెజ్ పదార్థాలను ఉపయోగించరాదని చెప్పారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పటిష్టంగా గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను శనివారం సాయంత్రం నాటికి పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వ్యవసాయం, హార్టీకల్చర్, విద్య , వైద్యశాఖ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యు ఎస్. డీఆర్డీఏ, మెప్మా, పంచాయితీ రాజ్, సివిల్ సప్లయిస్, జియంసీ, ట్రాన్స్‌కో, ఐసీడీఎస్, అగ్నిమాపక శాఖల అధికారులతో మాట్లాడుతూ శకటాలను ఆకర్షణీయంగా రూపొందించి పెరేడ్‌లో ప్రదర్శించేందుకు సిద్ధం చేయాలన్నారు. మైక్రో ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ, హ్యాండ్‌లూమ్స్, సోషల్‌వెల్ఫేర్, అన్ని వెల్ఫేర్ శాఖలు, డిజేబుల్ వెల్ఫేర్ , మత్స్య శాఖ, డ్వామా , నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి కల్పన శాఖధికారులు ప్రభుత్వ పథకాలు ఉట్టిపడేలా స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. దేశ భక్తిని ప్రతిబింబించే విధంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చాలని డిఇఒకు సూచించారు. సమావేశంలో డీఆర్ఓ షేక్. ఖజావలి , డిప్యూటీ కలెక్టర్ గంగరాజు , ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు

మీడియాతో మాట్లాడుతున్న ఎం కిరణ్

అమృత యూనివర్సిటీ విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ డిమాండ్ చేశారు. స్థానిక బ్రాడీపేటలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రైవేట్ యూనివర్సిటీలో వరుసగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. గతంలో ఇతర ప్రైవేటు యూనివర్సిటీల్లో ఇదే రూపంలో విద్యార్థులు మృతి చెందారన్నారు. అమృత యూనివర్సిటీలో మొదటి సంవత్సరం ఎంబీఏ చదువుతున్న కేకే నవదేవ్ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలపై విద్యార్థులు, తల్లిదండ్రులూ తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్యల నివారణకు ఏం చర్యలు తీసుకుంటుందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ప్రైవేటు యూనివర్సిటీలు జైళ్ల కంటే దారుణంగా ఉన్నాయని, అక్కడ ఏమి జరుగుతుందనే విషయాలను బయట ప్రపంచానికి తెలియకుండా యూనివర్సిటీ నిషేధ ప్రదేశంగా మార్చి విద్యార్థులను మానసికంగా ఒత్తిడి గురి చేస్తుందన్నారు. తక్షణమే విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్, సమీర్ పాల్గొన్నారు.

నవదేవ్ మృతిపై తల్లిదండ్రుల అనుమానాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : కురగల్లు అమృత యూనివర్సిటీలో గురువారం తమిళనాడులోని కన్యాకుమారికి చెందిన కేకే నవదేవ్ అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విదితమే. ఎయిమ్స్ ఆస్పత్రిలో పోస్ట్ మార్టం అనంతరం విద్యార్థి మృతదేహాన్ని శుక్రవారం వారి తల్లిదండ్రు లకు అప్పగించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పోలీసులకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. మా కుమారుడు ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని, మృతిపై అనుమానాలు ఉన్నాయని, సమగ్ర విచారణ జరపాలని కోరారు. దీనిపై ఎస్ఐ సిహెచ్ వెంకట్ మాట్లాడుతూ సూసైడ్ నోట్‌ను పరిశీలిస్తున్నామని సమగ్ర విచారణ చేపడతామని పేర్కొన్నారు.

కాంపిటెన్సీ బూస్టర్ పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న భాష్యం రామకృష్ణ, సాకేత్‌రామ్, తదితరులు

ప్రస్తుత ప్రపంచాన్ని మార్చడంలో విద్య శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. శుక్రవారం మెయిన్ క్యాంపస్‌లో ఎబిపి పబ్లికేషన్ కాంపిటెన్సీ బూస్టర్ పుస్తకాన్ని భాష్యం ఛైర్మన్ రామకృష్ణ, ఎండీ సాకేత్‌రామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎబిపి పబ్లికేషన్ సీఈఓ యష్ మెహతా, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ గుడిబండి శశిలతో రామకృష్ణ, సాకేత్ రామ్ భేటీ అయ్యారు. ప్రస్తుత విద్యా విధానాల్లో వస్తున్న మార్పులపై చర్చించారు. కాంపిటెన్సీ బూస్టర్ నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహిస్తుందని దీని ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా నైపుణ్యవంతులుగా తయారవుతారని యష్ మెహతా వివరించారు. విద్యారంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా విద్యాసంస్థలను సాధికారతతో ముందుకు నడిపించేందుకు అవకాశముంటుందన్నారు. విద్యా విధానాల్లో వస్తున్న మార్పులపై ఎండీ సాకేత్ రామ్ ఏబిపి ప్రతినిధులతో చర్చించారు.

పోటాపోటీగా భాష్యం క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

లక్ష్యసాధనకు పట్టుదల, కృషి, కఠోర శ్రమ తోడైతే విజయం మీ సొంతం అవుతుందని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో రామసేతు క్యాంపస్ సమీపంలోని జెఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహిస్తున్న భాష్యం ప్రీమియర్‌లీగ్ సెంట్రల్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్-బిపిఎల్ 2024-25లో భాగంగా శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో హైదరాబాద్ హైలాండర్స్-2 జట్టుతో ఈస్ట్ గోదావరి ఎంపారర్స్-2 జట్టు తలపడగా హైదరాబాద్ హైలాండర్స్ జట్టు-2 విజయం సాధించింది. పోటీల్లో గెలుపొందిన జట్టుకు ఛైర్మన్ భాష్యం రామకృష్ణ ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో భాష్యం వైస్ ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ పాల్గొన్నారు.

చేనేత రంగానికి రూ.2వేల కోట్లు కేటాయించాలి

చేనేత జౌళి శాఖ ఏడీ కార్యాలయం వద్ద చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

ధర్నా చేస్తున్న చేనేత కార్మికులు

ప్రజాశక్తి-గుంటూరు : చేనేత రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయని, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, చేనేత రంగానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కట్టా శివదుర్గారావు డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యలపై శుక్రవారం స్థానిక ఏసీ కాలేజి వద్ద ఉన్న చేనేత జౌళి శాఖ ఏడీ కార్యాలయం వద్ద గుంటూరు, పల్నాడు జిల్లాల చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివదుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల వల్ల చేనేత కార్మికులు ఆకలిచావులు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేతపై జిఎస్‌టి విధించి ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టిందన్నారు. గత ప్రభుత్వం నేతన్న నేస్తం షెడ్ కార్మికులకు, సహకార సంఘాలతో నేత నేస్తున్న చేనేత కార్మికులకు అమలు చేయలేదన్నారు. బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. మేము అధికారంలోకి వస్తే చేనేత పరిశ్రమలను రక్షిస్తామని, జిఎస్‌టి రియంబర్స్ అమలు చేస్తామని, 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తామని వాగ్ధానం చేసిన కూటమి ప్రభుత్వం అందుకు అవసరమైన చర్యలు తీసుకోలేద న్నారు. తక్షణమే ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌతరపు వెంకటేశ్వరరావు, డోకుపర్తి రామారావు మాట్లాడుతూ రాబోయే బడ్జెట్‌లో చేనేత రంగానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని, చేనేతపై జిఎస్‌టి పూర్తిగా రద్దు చేయాలని లేదా రియంబర్స్‌మెంట్ అమలు చేయాలని, ఉచిత కరెంటు ఇవ్వాలని, సహకార సంఘాలకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ రిబేటుకు సంబంధించిన రూ.156 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 30 శాతం రిబేటు సంవత్సరం మొత్తం కొనసాగించాలని, మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికుడికి నేతన్న నేస్తం ఇవ్వాలని, బోగస్ సహకార సంఘాలను రద్దు చేయాలని, చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలంలో మగ్గం షెడ్‌లో ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందచేశారు. కార్యక్రమంలో సిహెచ్.సీతారామాంజనేయులు, జె.చంద్రయ్య, కేశనం రామాంజనేయులు, యం.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జిఎంసి స్టాండింగ్ కమిటీకి 17 నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

నామినేషన్లు దాఖలు చేస్తున్న కార్పొరేటర్లు

గుంటూరు నగరపాలక సంస్థ స్థాయిసంఘం ఎన్నికలకు సంబంధించి 17 మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారని స్టాండింగ్ కమిటీ ఎన్నికల అధికారి, జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఈనెల 16న నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, ఫిబ్రవరి 3న ఎన్నిక జరుగుతుందని తెలిపారు. శుక్రవారంతో నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసిందన్నారు. నామినేషన్లను ఈనెల 27న ఉదయం 11 గంటల నుండి నామినేషన్ల పరిశీలన, అనంతరం అర్హత కలిగిన నామినేషన్లను ప్రకటిస్తామని తెలిపారు.కాగా పోతురాజు సమత, కొమ్మినేని కోటేశ్వరరావు, దాసరి లక్ష్మీదుర్గ, తేలుకుట్ల హనుమాయమ్మ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, షేక్ మీరావలి, ఈరంటి వరప్రసాద్, షేక్ రోషన్, యాట్ల రవి కుమార్, అచ్చాల వెంకట రెడ్డి, అడకా పద్మావతి, రాజలత బూసి, అంజలి మర్రి, పఠాన్ రిహాన, దూపాటి వంశీబాబు, గోపి శ్రీనివాస్ లు దాఖలు చేశారు.

లింగ వివక్షతను రూపుమాపాలి

జాతీయ బాలికా దినోత్సవ సభల్లో వక్తలు

గుంటూరు ప్రభుత్వ పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐడిసిఎస్ అధికారులు, హెచ్‌ఎం

గుంటూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్, ఐసిడిఎస్ అధికారులు

కొల్లిపర సభలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రమీల

ప్రజాశక్తి-గుంటూరు : బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ గుంటూరు అర్బన్ ప్రాజెక్టు ఈస్ట్-3 సెక్టార్ సూపర్‌వైజర్ బి.జ్యోతి అన్నారు. శుక్రవారం స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్య, రక్తహీనత, బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికా విద్య ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్.ఎండీ ఖాసిం మాట్లాడుతూ ఆడపిల్లలను పాఠశాల విద్యకే పరిమితం చేయకుండా ఉన్నత విద్య వరకు చదివించాలని, తద్వారా స్వశక్తితో ఎదిగే అవకాశాలను కల్పించాలని అన్నారు. బాలికా విద్య కోసం పోరాటం చేసిన మలాలా యూసఫ్‌జాయ్ స్ఫూర్తితో బాలికలు అవరోధాలను అధిగమించి, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. ఈసందర్భంగా బాలికా విద్య ఆవశ్యకత చాటుతూ పోస్టర్లు ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నూర్జహాన్, సత్తార్ ఫర్వానా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక 21వ డివిజన్, కొండా వెంకటప్పయ్య కాలనీలో చైల్డ్‌రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్- క్రాఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కె.గురవయ్య మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. లింగ అసమానత బాల్య వివాహాలు వంటి బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను అందరికి తెలియజేయాలని, బాలల భద్రత, ఆరోగ్యం, విద్యపై అందరూ బాధ్యత తీసుకోవాలని, ప్రతి అమ్మాయికి మంచి భవిష్యత్తును అందించాలని, ప్రతి గ్రామంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ బి.జ్యోతి కొల్లిశారద మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.రాంబాబు క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ జి.వెంకట్, హెచ్‌ఎం వై.థామస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర : యుక్త వయసు వచ్చిన తర్వాతనే బాలికలకు వివాహం జరిపించాలని బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని డాక్టర్ కాటా ప్రమీల సాంబిరెడ్డి అన్నారు శుక్రవారం కొల్లిపర జడ్‌పిహెచ్ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం లో ఆమె ప్రసంగించారు. ా్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాలికలు ఎదుర్కొంటున్న సాంఘిక మానసిక విద్యా సంబంధమైన సమస్యలపై తల్లిదండ్రులు అవగాహన, పరిశీలనలో ఉండాలన్నారు. జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి మాట్లాడుతూ ఈరోజుల్లో బాలికలకు పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ బాలిక విద్యను ప్రోత్సహించాలని, ప్రభుత్వము బాలిక విద్యపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు బిట్రా వెంకటరావు, ఇదా సాంబిరెడ్డి, విశ్రాంత ఎస్బిఐ ఎజిఎం కొల్లి శివనాగిరెడ్డి ఉపాధ్యాయులు కసుకుర్తి ప్రశాంత రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : జాతీయ బాలిక దినోత్సవంను పురస్కరించుకుని గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్, గుంటూరు జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్,పోలీస్ స్టేషన్ వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది .కార్యక్రమంలో సిఐ గంగా వెంకటేశ్వర్లు, గుడ్ షెపర్డ్ కాన్వెంట్ మండల కమ్యూనిటీ కో ఆర్డినేటర్ అత్తోట పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఇన్చార్జి సిస్టర్ లత ఆధ్వర్యంల నిర్వహించారు. మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ వి. శ్రీహరి బాబు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలు బంగారంవారి బాల్యం కాపాడటం మన బాధ్యత అనే పోస్టర్స్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కే అనూష అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.